# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 16 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



2



### సేవాలాల్ మహారాజ్ ఆశయసాధనకు

# ప్రతిఒక్కరూ కృషిచేయాలి

### మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీంద్ర నాయక్

**మహేశ్వరం ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీంద్ర నాయక్ అన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలో యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని పలు భోగ్ బండారో ముఖ్య అతిథులుగా హాజరై ఆయన ప్రత్యేక పూజలు మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం. 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో జన్మించాడు. ఈయనకు సేవాలాల్ అని నామకరణం చేశారు. సేవాలాల్ విద్యలను నేర్చుకొని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడు. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీటిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం, ధూమపానం శాపమని హితవు పలికాడు. ఆ రోజుల్లోనే బంజారాల పరువు ప్రతిష్టల గురించి ఊహించి, అహింస సిద్ధాంతానికి పునాది వేశారు. అతడు జగదాంబ అమ్మవారిని పూజించేవారు అతనికి మహిమలు ఉన్నాయని, ప్రజలు భావించేవారు. ఇలా ఆధ్యాత్మిక చింతనతో బంజారా ప్రజల్లో చైతన్యం తెస్తూ, మనోధైర్యాన్ని నింపినాడు.

**ఆధ్యాత్మిక శక్తితో నిజామును గడగడలాడించి..**

నిజాం సామ్రాజ్యాన్ని తన ఆధ్యాత్మిక శక్తితో గడగడలాడించి పేరీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతివీరుడుగా ప్రసిద్ధి కెక్కినాడు. సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక శక్తిని నిజాం సామ్రాజ్యం గ్రహించి ఆయనతో నిజాం సంధి కుదుర్చుకున్నారని చెబుతారు. నైజాం కాలంలో హైదరాబాద్ నగరంలో మశూచి వ్యాప్తి చెందినప్పుడు సంత్ సేవాలాల్ నివసించిన మిగతా2లో

### కాంగ్రెస్ పార్టీని వీడి..

# సొంతగూటికి

- బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ భర్త వెంకట్
- పార్టీని వీడిన నేతలంతా తిరిగి వచ్చేయండి
- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల్లో నిరుత్సాహం
- కలసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేద్దాం
- కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీని వీడిన నేతలంతా తిరిగి సొంతగూటికి రావాలని సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం దుర్గాపురం లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ఒకటవ వార్డు మాజీ వార్డు కౌన్సిలర్ భర్త అలవాల అపర్ణ వెంకట్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన ఓడిన నిత్యం అందుబాటులో ఉండే నాయకుడి ని పోగొట్టుకున్నందుకు ప్రజలందరూ బాధపడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మళ్ళీ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అంటూ ఆత్రుతతో ఎదురు చూడడంతో పాటు పార్టీని వీడిన నాయకులంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సర్వేల పేరిట మిగతా2లో



### కలెక్టర్ సారూ..

# పోచమ్మ గుడిని తొలగించకండి

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా కేంద్ర బస్టాండ్ సమీపంలోని పోచమ్మ గుడిని అభివృద్ధి పేరిట కూల్చివేయడం తగదని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ దేవతగా వెలిసిన పోచమ్మ తల్లి గుడి ప్రజలకు ఆశీర్వాదం మిగతా2లో

### విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని

# నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

### పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ




వివరాలు 2లో





## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**కొడంగల్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** దుద్యాల మండలంలోని రోటోబండా తాండ లో శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా గిరిజన మహిళలు నృత్యాలు చేస్తూ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. డిజె పాటలతో యువతి యువకులు ఆడుతూ సంతోపడ్డారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ, బంజారా జాతిని మేల్కొల్పిన మహనీయుడనీ సంత్ సేవాలాల్ కీర్తిని కొనియాడారు. దాదాపు మూడువందల ఏళ్ళ కిందటే నాటి బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసి, బంజారాలను జాగృతం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. ఆయన సేవలు మరువలేనివని, నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

**ప్రజాసంఘాల నాయకులకు సన్మానం**

ఇటీవల జరిగిన లగచర్ల ఘటనలో కేసుల పాలైన తమకు అండగా నిలిచిన ప్రజాసంఘాల నాయకులకు,ఉద్యమ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసంఘాల నాయకులకు ఉద్యమకారులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు రాజు నాయక్, చాంద్ పాషా,నర్సింహ నాయక్, సిపిఎం నాయకులు వెంకటయ్య, సిఐటియు నాయకులు బుస్స చంద్రయ్య, ఎల్ హెచ్ పియస్ నాయకులు గోవింద్ నాయక్, సూర్యనాయక్, సిపిఎం జిల్లా అధ్యక్షుడు ఘట్యా నాయక్ అంబేద్కర్ సంఘాల నాయకులు రమేష్ బాబు దస్తప్ప,న్యాయవాదులు ప్రశాంత్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో సంత్ సేవాలాల్ జయంతి




**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను శనివారం భీమదేవరపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, గిరిజనులతో కలిసి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి సంరక్షణ, సామాజిక వర్గాల సమానత్వం కోసం సేవాలాల్ కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఇందులో మండల అధికారులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

ప్రాంతం అనగా నేటి బంజారాహిల్స్లో మశూచి సోకలేదని ఒక కథనం ప్రచారంలో ఉన్నది. ఆధ్యాత్మిక చింతనతో బంజారా ప్రజల్లో చైతన్యం తెస్తూ, మనోధైర్యం నింపిన యుగపురుషుడుగా బంజారాలు కొలుస్తారు. సేవాలాల్ మహారాజ్ అనంతపురం జిల్లాలో పుట్టి హైదరాబాద్లో కొంతకాలం నివసించి, చివరిగా మహారాష్ట్ర పోరాఘడ్లో స్థిరపడి అక్కడి నుంచి పొహరాఘడ్ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పచుకొని బంజారాలను సంస్కరించే బోధనలు కొనసాగించారు. 1806 డిసెంబర్ 4న మరణించారు. ఆరోజు నుండి బంజారా (లంబాడీ) ప్రజలు సంత్ సేవాలాల్ మహారాజ్ను తమ ఆధ్యాత్మిక దైవంగా భావిస్తూ పూజిస్తుంటారు. జయంతి, వర్ధంతులను పండుగలా నిర్వహిస్తారు. జయంతి రోజున పూజలు జరిపి బోగ్ బండారి ప్రసాదాన్ని వండుతారు.

**అన్ని జాతుల అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి సేవలాల్...**

సేవాలాల్ అనేవాడు బంజారాల కోసమే పోరాటం చేశాడని సేవాలాల్ గురించి అందరూ మాట్లాడుతారు. కానీ ఇక్కడే మనం సాంస్కృతికంగా తెలంగాణ సమాజానికి దూరమవుతున్నాం. మన చరిత్రని మనం వక్రీకరించుకుంటున్నాము. హైదరాబాద్లో రామానుజ విగ్రహాన్నీ ఆవిష్కరించారు. దాని నుండి మనం ఏం నేర్చుకున్నాం రామానుజ స్వామి ఒక సామాజిక సంస్కరణ వాది. దేవుడు గుడి అనేవి బ్రాహ్మణులకు మాత్రమే కావని దేవాలయంలోకి వెళ్లి దేవుడిని ప్రార్థించే హక్కు అందరికీ ఉంటుందని, దళితులకు కూడా పూజారి అయ్యే హక్కుందని ఆయన ఒక సంస్కరణ చేశాడు. అద్వైత సిద్ధాంతాన్ని రాశాడు. సేవాలాల్ కూడా కేవలం తన బంజారాల కోసమే పనిచేశాడు అనేది తప్పు, సేవాలాల్ బోధనలలో అతి ముఖ్యమైన బోధన పర్యావరణ పరిరక్షణ అడవులను కాపాడుకోవడం. పర్యావరణ పరిరక్షణ అనేది ఈ ప్రస్తుత ప్రపంచీకరణ ప్రపంచంలో అతి ముఖ్యమైన అంశం. పలు అభివృద్ధి చెందిన మొదటి ప్రపంచ దేశాలు పర్యావరణ పరిరక్షణ కోసమే తీవ్రంగా శ్రమిస్తున్నాయి. కానీ 300 సంవత్సరాల క్రితమే సేవాలాల్ ఇది చెప్పాడని మనం సమాజానికి చెప్పడంలో విఫలమయ్యాం. ఇదే మన మొదటి వైఫల్యం. ఇప్పుడైనా మనం ప్రపంచ పౌరులుగా మారుదాం. మనవాడు గొప్ప, అవతలి వాడు కాదు అనే విషపూరితమైన ఆలోచనలు వదిలి పెడదాం. మనం సేవాలాల్ని కాపాడుకునే విధానం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే బంజారా సుగాలి సోదరులు అభివృద్ధి సాధ్యమన్నారు. జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంప్రదాయాలతో మహా బోగ్ బండార్ పూజలను నిర్వహిస్తారు. అనంతరం గిరిజన భక్తులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరిస్తూ సేవాలాల్ మహారాజ్ మెమొంటో అందజేస్తూ జయంతి వేడుకలు సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, తమిళనాడు బంజారా అధ్యక్షులు రామావత్ రవి నాయక్, మీర్ పేట్ మాజీ కౌన్సిలర్ ఇంద్రావతి ఇంద్రావత్ రవి నాయక్, మహిళ భక్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడి సొంతగూటికి..

(మొదటిపేజీ తరువాయి..)

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మభ్యపెడుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. పార్టీని వీడిన నాయకులంతా తిరిగి వచ్చేయాలని అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మామిడి రామారావు కందుల చంద్రశేఖర్, కార్ల సుందర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, సంగిశెట్టి గోపాల్, రామకృష్ణ దొంగరి శ్రీను, అభిదర్ నాయుడు, కృష్ణ, వెంకటనారాయణ, హుస్సేన్, ఎలుగురి హరి, తిరపయ్య, మణికంఠ, భూమా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సారూ.. పోచమ్మ గుడిని తొలగించకండి

(మొదటిపేజీ తరువాయి..)



ఇస్తూ అమ్మ దయతో ప్రజలు క్షేమంగా ఉంటున్నారని, అలాంటి గుడిని అదికారులు తొలగిస్తామనడం సబబుకాదన్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న ప్రజలు పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. గ్రామ దేవతగా పోచమ్మ తల్లి ఊరికి అంగరక్షకురాలుగా ఉంటు ప్రజల యోగ క్షేమాలు చూసుకొనే గుడిని తొలగిస్తామనడం బాధాకరంగా ఉందన్నారు. గ్రామ దేవత పోచమ్మ తల్లినీ కోలుసుకోవడం గ్రామ ఆచారమని, అలాంటి గుడిని తోలగిస్తే అపచారమవుతుందన్నారు. ఊరు పుట్టినప్పటి నుండి ఉన్న పోచమ్మ గుడిని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుచుకుంటారని గుర్తు చేశారు. గ్రామ శ్రేయస్సు కోరుతూ ప్రజలకు మంచి జరగాలంటే యధావిధిగా పోచమ్మ గుడి అక్కడే ఉండాలని కోరారు. తాత ముత్తాతల నుండి బస్టాండ్ సమీపంలో ఉన్న పోచమ్మ గుడిని కొలుచుకోవడం ఇక్కడి ప్రజల సంస్కృతి, సాంప్రదాయమన్నారు. అలాంటి ఆచారం ఉన్న సంస్కృతికి భిన్నంగా గుడిని తొలగిస్తామంటే ఊరుకునేది లేదని ప్రజలు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను కూడా కలిసి గుడి తొలగించకూడదని కోరుతామని ప్రజలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు పోచమ్మ గుడిని తొలగించే ఆలోచన మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో ప్రజలు తీవ్రస్థాయిలో ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరువ పూర్ణచందర్, నేరళ్ల శంకర్, రేసోజు శ్రీధర్, డోలి రమేష్, కూన సుదర్శన్, ఎలకతుర్తి రాజన్న, శ్రీహరి, యాసం రవి కుమార్, గాదం కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

### పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ

**వరంగల్, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా-2025 దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని, ఇది భారత రాజ్యాంగం వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమేనని పిడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి అన్నారు.శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు పిడీఎస్ యూ ఆధ్వర్యంలో ఇటీవల యూజీసీ తీసుకువచ్చిన నూతన ముసాయిదా-2025 పత్రాలు దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.ఈసందర్భంగా కాంపాటి పృథ్వి మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల మనుగడను నిర్వీర్యం చేసి, వాటి స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్ధకంగా మార్చే కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలకు, పరిశోధనల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నరన్నారు. వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ ల నియామకాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండే కనీస హక్కులను హరిస్తూ గవర్నర్ లకు విద్యారంగం పట్ల ఏ మాత్రం అనుభవం లేని వివిధ రంగాల్లోని బడా కార్పొరేట్ వ్యాపారవేత్తలను నియమించుకునే వెసులుబాటును యూజీసీ నూతన ముసాయిదాలో పొందుపరిచారని తీవ్రంగా ఆక్షేపించారు. మోడీ ప్రభుత్వం దేశంలోని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించి ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పి , విద్యను దళిత , గిరిజన , అణగారిన పేద వర్గాలకు అందకుండా పూర్తిగా వ్యాపారమయం చేసేందుకే ఇలాంటి సంస్కరణలకు ఒడిగడుతున్నదని దుయ్యబట్టారు. పీహెచ్.డిలో అడ్మిషన్ పొందిన ఎస్సీ , ఎస్టీ , బీసీ , ముస్లిం ,మైనారిటీ రీసెర్చ్ స్కాలర్స్ అందరికీ జాతీయస్థాయి ఫెలోషిప్ ఇవ్వాలన్నారు. ఎస్సీ , ఎస్టీ, పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ (పిడిఎఫ్) నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని,యూజీసీ నూతన ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు , రాష్ట్ర నాయకులు కావ్య , పి.అనూష , కె.యు కన్వీనర్ బాలు , నాయకులు గణేష్ , వంశీ , వినయ్ , యాదగిరి , హరికృష్ణ , సాయి , శ్రీజ , సాధన , రాజశేఖర్ , పృధ్విరాజ్ , చారి , దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాలన్ని పర్యావరణ పరిరక్షణ వేదికలు కావాలి

**ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపు**

హైదరాబాద్ ఫిబ్రవరి 15( నినాదం న్యూస్ ) : మానవులు జరుపుకుంటున్న శుభకార్యాలన్ని పర్యావరణ పరిరక్షణ వేదికలు కావాలని ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర అకాంక్షించారు. ఈ సందర్భంగా వి ఫై న్యూస్ ఛానల్ చైర్మన్ వెంకట్ కడకంచి మేనకోడలు వివాహ వేడుకలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వధూవరులకు మొక్కను బహుకరించి వారికి పర్యావరణ పరిరక్షణ జూటు బ్యాగును బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో జరిగిన వివిధ వివాహవేడుకలకు నేతృత్యంలో సంస్థ బృందం గత పది సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వివాహ వేడుకలలో



రిటైర్మెంట్ ఫంక్షన్ వేడుకలలో సంవత్సరికం పెద్దకర్మలప్పుడు వారికి గుర్తుగా చరిత్రలో గుర్తుండిపోయే విధంగా ప్రకృతిలో వారు మనందరికీ సజీవ సాక్షంగా, భావితరాలకు వారు స్ఫూర్తి ప్రదాతలుగా చాటి చెబుతూ మొక్కలు బహుకరిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిందిగా సమస్త మానవాళికి పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ సమస్త మానవాళి కోసం రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్య భూతం మీద యుద్ధం ప్రకటిస్తూ మొక్కలు నాటుదాం కాలుష్యాన్ని తగ్గిద్దాం అన్న నినాదాన్ని సంరక్షిస్తూ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ప్రపంచ పర్యావరణ సమస్య కార్యవర్గ సభ్యులు టాక్స్ స్పెల్లింగ్ ఇండియా కంపెనీ సీఈఓ శ్రీనివాస్ చెల్లూరి కార్యక్రమానికి కావాల్సిన జూటు బ్యాగులు మొక్కలను ఎప్పటికప్పుడు అందిస్తూ పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని మనమందరం ముందుకు తీసుకు వెలుదామన్నారు. వేడుకలు అన్ని పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణాన్ని పరిరక్షించే వేడుకలుగా జరుపుకుందాం అని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారని ప్రజా గాయని కామ్రేడ్ విమలక్క ప్రపంచ పర్యావరణ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు , వివెన్ జీవోవ్యవస్థాపక అధ్యక్షురాలు సొగారవేగం , నూతన వధూవరులకు ఈ సందర్భంగా పర్యావరణం గురించి తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈకార్య క్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం విశ్వ గురువు భారతీయ పురాతన యుద్ధ కళల గురువు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ సీనియర్ జర్నలిస్ట్ బిఎస్సార్ (బి శ్రీనివాస్ గౌడ్) పర్యావరణ ఉద్యమ కాదు డబ్ల్యు కార్యవర్గ సభ్యులు దయానందరావు కళ రాజ్ మీడియా ఎంటర్టైన్మెంట్ ఎండి శ్రీనివాస్ గంగాధరని శంకర్ ఉపేందర్ యాదవ్ ప్రపంచ పర్యావరణ సంస్థ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జింక్ అధికంగా ఉండే ఆహారాలు ఇవే




**- వీటిని తింటే ఇమ్యూనిటీ రెండింతలు పెరుగుతుంది..!**

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అనేక రకాల విటమిన్లు, మినరల్స్ అవసరం అన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే సదరు పోషకాలు మనకు పోషణను అందివ్వడంతోపాటు మనకు కలిగే వ్యాధులను సైతం నయం చేస్తాయి. అయితే ఒక్కో పోషక పదార్థం మనకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. అవి అనేక విధులను నిర్వహిస్తాయి. ఈ క్రమంలోనే మన శరీర రోగ నిరోధక శక్తి పెరిగేందుకు కూడా పోషకాలు అవసరం. వాటిల్లో జింక్ మొదటి స్థానంలో నిలుస్తుంది. మన శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడంలో జింక్ ఎంతగానో సహాయం చేస్తుంది. జింక్ వల్ల గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. మన శరీరం జింక్‌ను నిల్వ చేసుకోలేదు. కనుక దీన్ని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇక జింక్ మనకు ఏయే ఆహారాల్లో లభిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**గుమ్మడికాయ విత్తనాలు..**

గుమ్మడికాయ విత్తనాలను జింక్‌కు అత్యుత్తమ వనరుగా చెప్పవచ్చు. వీటిని రోజూ మీరు తినే ఆహారాలపై చల్లి తినవచ్చు. లేదా స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు. రోజూ గుప్పెడు మోతాదులో ఈ విత్తనాలను తింటే జింక్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. పురుషుల్లో ప్రోస్టేట్ గ్రంథి ఆరోగ్యంగా ఉంటుంది. ఈ విత్తనాలను తినడం వల్ల మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తుంది. దీంతో కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోకుండా చూడవచ్చు. అలాగే నిద్ర కూడా చక్కగా పడుతుంది. గుమ్మడికాయ విత్తనాలను తింటే ఆరోగ్యకరమైన కొవ్వులు లభిస్తాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

**శనగలు..**

శనగలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా జింక్‌ను పొందవచ్చు. వీటిని సలాడ్స్, కూరలు వంటి వాటిల్లో కలిపి తినవచ్చు. శనగలను తినడం వల్ల కేవలం జింక్ మాత్రమే కాకుండా ఫైబర్, ప్రోటీన్లు, ఇతర అవసరమైన పోషకాలు లభిస్తాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. పాలకూరను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా జింక్‌ను పొందవచ్చు. పాలకూరను తింటే ఐరన్, మెగ్నిషియం లభిస్తాయి. పాలకూరను స్మూతీలు, సలాడ్స్ వంటి వాటిలో కలిపి తినవచ్చు. తరచూ పాలకూరను తింటే జింక్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.


**పప్పు దినుసులు..**

పప్పు దినుసులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా జింక్‌ను పొందవచ్చు. జింక్‌లో ఫైబర్, ప్రోటీన్లు, ఇతర విటమిన్లు ఉంటాయి. పప్పు దినుసులను సూప్‌లు, చారు, సలాడ్స్‌లో ఆహారంగా చేర్చుకోవచ్చు. పప్పు దినుసులను తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. దీంతో కణాలు నిర్మాణమవుతాయి. ఆరోగ్యంగా ఉండవచ్చు. జీడిపప్పు అంటే చాలా మందికి ఇష్టమే. అయితే ఇందులోనూ జింక్ అధికంగానే ఉంటుంది. రోజూ గుప్పెడు జీడిపప్పును తింటే మన శరీరానికి కావల్సిన జింక్‌లో చాలా వరకు లభిస్తుంది. జీడిపప్పును నీటిలో నానబెట్టి లేదా పెనంపై వేయించి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. పోషణను అందిస్తుంది.



# పల్లీలు పొట్టుతో తింటే..

పల్లీలు పచ్చిగానో, ఉడికించో, వేయించో ఎవరి ఇష్టాన్ని బట్టి వాళ్లు తింటారు. కాస్త టైం పాస్‌కి బఠానీకి దోస్తీగా ఉండే వీటిని, నాలుగు అలా నోట్లో వేసుకు నమలడం చాలామందికి అలవాటు. అయితే ఈ వేరుశనగ గుళ్లను పొట్టుతో తినాలా లేదా తీసేసి తింటే మంచిదా అన్న సందేహం ఉంటుంది. దానికి ఆహార నిపుణులు ఏం చెబుతున్నారో చూద్దాం. పల్లీల్లో ప్రొటీన్, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులు, ఫోలేట్, మెగ్నీషియంలాంటి పోషకాలెన్నో ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినివ్వడంతో పాటు కండరాల పెరుగుదలకు తోడ్పడతాయి. ఇక, ఒక రకమైన ఎరుపు రంగులో ఉండే దీని పొట్టులో అధిక మోతాదులో యాంటి ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. ఇందులో ఉండే పాలీ ఫినాల్స్ శరీంలోని ఫ్రీరాడికల్స్‌ను అదుపు చేస్తాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇందులో ఉండే డైటరీ ఫైబర్లు పేగుల్లో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసేందుకు, జీర్ణ సమస్యలను తగ్గించేందుకు తోడ్పడతాయి. ఆహారం నెమ్మదిగా జీర్ణం అయ్యేలా చేయడం ద్వారా, రక్తంలో గ్లూకోజ్ స్థాయులు ఒకేసారి పెరగకుండా తోడ్పడుతుంది ఈ పొట్టు. ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్, యాంటి ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అందులోనూ ఉడకబెట్టిన వాటితో పోలిస్తే వేయించిన వాటిలో ఈ పోషకాలు ఎక్కువగా నిల్వ ఉంటాయి. ఇక, కొంతమందికి ఇవి పడకపోవచ్చు. అరుగుదల సమస్యలకు దారితీయొచ్చు. అలాంటి వాళ్లు పల్లీలు తినకపోవడమే మంచిది.



# రోజూ ఉడకబెట్టిన నల్ల శనగలను
# ఒక కప్పు తినండి..



సాయంత్రం పూట చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకే అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు. అనేక రకాల చిరుతిళ్లను తింటుంటారు. పానీ పూరీ, బజ్జీలు, పునుగులు లేదా బేకరీ ఐటమ్స్‌ను తింటుంటారు. కొందరు సమోసాలను కూడా లాగించేస్తారు. కొందరు బిస్కెట్లను తింటారు. అయితే రోజూ వీటిని తినడం అంత మంచిది కాదు. ఆరోగ్యానికి ఇవన్నీ హాని చేస్తాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోయేలా చేస్తాయి. దీంతో అధికంగా బరువు పెరుగుతారు. డయాబెటిస్ వస్తుంది. గుండె జబ్బులు వస్తాయి. కాబట్టి ఈ ఫుడ్స్‌ను అసలు తినకూడదు. మరి సాయంత్రం ఆకలి అయితే ఏం చేయాలి.. అంటే.. ఆరోగ్యవంతమైన స్నాక్స్‌ను తినాలి. ఈ జాబితాలో నల్ల శనగలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. నల్ల శనగలను రోజూ నీటిలో కాసేపు నానబెట్టి అనంతరం వాటిని ఉడికించి తినవచ్చు. ఇలా నల్ల శనగలను తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నల్ల శనగలపై పచ్చి ఉల్లిపాయలు చల్లి నిమ్మకాయ పిండి, ఉప్పు, కారం చల్లి తింటే రుచి అద్భుతంగా ఉంటుంది.

**బరువు తగ్గవచ్చు..**

నల్ల శనగలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్ వెజ్ తినలేని వారు ప్రోటీన్ల కోసం నల్ల శనగలను తినవచ్చు. పైగా ఇవి ధర తక్కువ. ఒక కప్పు నల్ల శనగలను తింటే చాలు సుమారుగా 15 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. ఇవి కండరాలను నిర్మాణం చేస్తాయి. కణజాలం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. దీంతో శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా ఉంటారు, చురుగ్గా పనిచేస్తారు. నల్ల శనగల పొట్టులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ శనగలను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనలో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు ఎక్కువగా ఉన్నవారు లేదా బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్న వారు రోజూ నల్ల శనగలను తింటుంటే ప్రయోజనం ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

నల్ల శనగల్లో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. నల్ల శనగలను రోజూ తింటుంటే ఎముకల్లో సాంద్రత పెరుగుతుంది. దీని వల్ల వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. నల్ల శనగల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. సుఖ విరేచనం అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. నల్ల శనగలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, అజీర్తి సమస్యల నుంచి కూడా బయట పడవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

నల్ల శనగల్లో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. ఈ శనగల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు బీపీ తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. నల్ల శనగల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. వీటిని తిన్న వెంటనే రక్తంలో షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఇవి మంచి ఆహారం అని చెప్పవచ్చు. వీటిల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్ తగ్గేందుకు సహాయం చేస్తుంది. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. నల్ల శనగల్లో జింక్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఫలితంగా రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ విధంగా నల్ల శనగలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.



## మైసూర్ పప్పును వారంలో కనీసం 2 సార్లు తినండి..
# ఎన్నో లాభాలను పొందవచ్చు..!

ఎర్ర కందిపప్పు.. దీన్నే మైసూర్ పప్పు. మసూర్ దాల్ అని కూడా అంటారు. కొందరు మసూర్ పప్పు అంటారు. దీన్ని కూడా కొందరు తింటుంటారు. అయితే కంది పప్పు అంటే సాధారణ పప్పునే ఎక్కువ శాతం మంది తింటారు. కానీ మైసూర్ పప్పును తినేందుకు అంతగా ఆసక్తిని చూపించరు. సాధారణ కంది పప్పుతో పోలిస్తే మైసూర్ పప్పు ధర తక్కువే. అయితే మైసూర్ పప్పును వారంలో కనీసం 2 సార్లు అయినా తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మైసూర్ పప్పును తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు. ఈ పప్పులో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మైసూర్ పప్పును తరచూ తింటుంటే అద్భుతమైన లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు.

**ప్రోటీన్లు అధికం..**

మైసూర్ పప్పులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వృక్ష సంబంధ ప్రోటీన్లు ఈ పప్పులో ఉంటాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి ఈ పప్పు చక్కని ఆహారం అని చెప్పవచ్చు. ఈ పప్పును తింటే ప్రోటీన్లను పొందవచ్చు. దీని వల్ల కండరాలు నిర్మాణమవుతాయి. కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. దీంతో శరీరానికి శక్తి లభిస్తుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎంత పని చేసినా అలసట అంతగా రాదు. మైసూర్ పప్పులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. దీంతో సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణాశయం సక్రమంగా పనిచేస్తుంది.

**షుగర్ లెవల్స్ పెరగవు..**

ఈ పప్పులో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీని వల్ల ఆహారం తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచేలా చేస్తుంది. మైసూర్ పప్పును తినడం వల్ల అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఈ పప్పులో సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి నెమ్మదిగా జీర్ణం అవుతాయి. దీని వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరగకుండా చూడవచ్చు. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే విషయం.

**చర్మ సంరక్షణకు..**

మైసూర్ పప్పులో మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఫోలేట్, పొటాషియం, మెగ్నిషియం ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉండేలా చేస్తాయి. దీంతో గుండె సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. మైసూర్ పప్పులో ఐరన్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో శక్తి స్థాయిలు పెరిగేలా చేస్తుంది. దీంతోపాటు రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ పప్పును తింటే శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. దీని వల్ల మహిళలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారు. రక్తం తయారవుతుంది. మైసూర్ పప్పులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల చర్మం డ్యామేజ్ అవకుండా యవ్వనంగా ఉంటుంది. ఈ పప్పులో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మ కణాలను రిపేర్ చేస్తాయి. కణాలు మళ్లీ పునరుత్తేజం చెందేలా చేస్తాయి. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా, యవ్వనంగా ఉంటుంది. ఇలా మైసూర్ పప్పును తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికారులకు అందిస్తున్న శిక్షణలో నేర్చుకున్న అంశాలను తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సమయంలో బ్యాలెట్ బాక్స్ లో స్లిప్పులు, రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి బేధాలు ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పి.ఓ.లు, ఎ.పి.ఓ.లకు మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్ , అక్కడి నుండి కరీంనగర్ తరలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ఎన్నికల పర్యవేక్షకులు కె.వై.ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి విద్యార్థులకు కంటి పరీక్షలు




**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్)** మంచిర్యాల జిల్లాలో ఈ నెల 17 నుంచి మార్చ్ 5 వరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేయునున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ పేర్కొన్నారు. జిల్లాలో మొదటి విడతలో ఏప్రిల్ 2024 సంవత్సరంలో 11, 949 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగ ఇందులో 449 మంది విద్యార్థులను కంటి సమస్యలతో గుర్తించడం జరిగినదని పేర్కొన్నారు. అదేవిధంగా రెండవ విడత ఆగస్టు 2024 లో చేయగా ఇందులో 24 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా ఇందులో 694 మంది విద్యార్థులకు కంటికి సంబంధించిన సమస్యలు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ గారు మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారము జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తించిన పిల్లలకు తిరిగి పరీక్షలు చేసి కంటికి సంబంధించిన వైద్యులు డాక్టర్ సరిత రాథోడ్ డాక్టర్ చంద్రబాన్ డాక్టర్ శిల్ప మరియు జిల్లా అఫ్తాల్మిక్ అధికారి శ్రీ శంకర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కంటి వైద్యాధికారి డాక్టర్ యశ్వంతరావు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుచున్నదని పేర్కొన్నారు. 17 న మంచిర్యాలకు చెందిన విద్యార్థులకు మొట్టమొదట పరీక్షలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా నస్పూర్ హాజీపూర్ జైపూర్, చెన్నూర్ వేమనపల్లి కాశిపేట్ లక్సెట్టిపేట్ జన్నారం నిర్ణయం మందమర్రి మండలాల్లోని పాఠశాలల విద్యార్థులకు జిల్లాలోని ఎనిమిది ఆర్ బి ఎస్ కే అంబులెన్స్ ద్వారా తరలించి పరీక్షలు చేయించి తగు సూచనలు మందులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సంక్షేమ శాఖ అధికారులు మరియు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు సమన్వయంతో జిల్లా ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి గారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయం విజయవంతం చేయాలని ఆదేశించారు.

## కన్నుల పండువగా

# విశ్వశాంతి మహా యాగ మహోత్సవం



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** నస్పూర్ లోని జిల్లా కలెక్టరేట్ సమీపంలో శ్రీ కృష్ణ కాలచక్రం అయుత చండీ అతిరుద్రం 86వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం శనివారం కన్నుల పండుగగా ప్రారంభమైనది. శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిగా పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొన్నారు. డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఈ నెల 15 నుంచి మార్చి 2 వరకు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యాగశాల వద్ద పదివేల చండీ పారాయణములు, వెయ్యి హోమ గుండాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా 24 గం టలు అహోరాత్ర అభిషేకములు, విశేష ఏకాదశ రుద్ర హోమము, లక్ష పార్థివ లింగార్చన, కోటి బిల్వార్చన, పుష్పార్చన, శ్రీఉమామహేశ్వర దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ యాగం, పూజ, హోమం,అభిషేక అర్చనలలో అందరూ ఉచితంగా పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. భక్తులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ రాత్రికి అల్పాహారం సౌకర్యం కలదని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా జరుగు ఈ కార్యక్రమాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహా యాగాన్ని దిగ్విజయం చేసి సంపూర్ణ ఫలితాన్ని పొందగలరని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### - కే.మధుకర్, జాతీయ హరితహారం కోఆర్డినేటర్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని జాతీయ హరిత దళం కోఆర్డినేటర్ కటకం మధుకర్ అన్నారు. శనివారం జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో పర్యావరణహితమైన సబ్బు ,హ్యాండ్ వాష్, డిష్ వాష్ తయారీలో జిల్లాలోని 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ సేంద్రీయ సబ్బుల వలన ఆరోగ్యం పరిరక్షించబడుతుందని అన్నారు. నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలలో కాలుష్యం అతిపెద్ద సమస్య అని పేర్కొన్నారు. రసాయనాలు వాడటం వలన పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ఫైనాన్స్ మరియు అకౌంట్ అధికారి దేవాజీ మాట్లాడుతూ కార్యశాలల నిర్వహణ ద్వారానే విద్యార్థుల్లో పర్యావరణపై అవగాహన కల్పించగలమన్నారు. మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ స్పృహని కలిగించేట్లు జిల్లా హరితదళం వివిధ కార్యశాలలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడం లో పాఠశాల విద్యాశాఖతో సమన్వయంగా పనిచేయగలమని ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ నరసింహతో పాటు జిల్లా గ్రీన్ టీచర్లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలలో ఓటర్ల జాబితా ప్రదర్శన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మరియు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం జిల్లాలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఓటర్ల జాబితాను అధికారులు ప్రదర్శించారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల తుది జాబితాను మండల పరిషత్ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించారు. కౌటాల గ్రామపంచాయతీలో ఎంపీడీవో ప్రసాద్, కార్యదర్శి సాయి కృష్ణ, మండల పరిషత్ సిబ్బంది ఓటర్ల జాబితాను ప్రదర్శించారు.

## ఆ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్!

**హైదరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని అధికారులకు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలను షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ప్రచారం చేయాలన్నారు. షార్ట్ ఫిల్మ్స్ కు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్‌లు నిర్మించాలని ఆదేశించారు. మధ్యతరగతి ప్రజలకు ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ ఇళ్లు నిర్మించాలని భట్టి తెలిపారు.

# ఖానాపురంలో 9 కిలోల ఎండు గంజాయి పట్టివేత

## దుగ్గొండి సీఐ సాయిరమణ



**వరంగల్ ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఎఫ్ సీఐ గోడౌన్ ల సమీపంలో ముగ్గురు వ్యక్తుల వద్ద నుండి సుమారు 9 కిలోల గంజాయిని వరంగల్ జిల్లా దుగ్గొండి సీఐ ఎం.సాయి రమణ తెలిపారు. సీఐ కథనం ప్రకారం..ఖానాపురం ఎస్ ఐ సిహెచ్ రఘుపతి అద్వర్యంలో పట్టుకున్నారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఖానాపురం శివారులో ఎఫ్ సీఐ గోడౌన్ ల సమీపంలో శుక్రవారం సాయంత్రం సమయంలో ఎస్ ఐ సిహెచ్ తిరుపతి అద్వర్యంలో సిబ్బంది కె.వీరస్వామి జె. సంతోష్ బి. చందర్ లు కలిసి వాహనాలను తనిఖీ చేపట్టారు. ఆసమయంలో ఓ వాహనంలో ముగ్గురు వ్యక్తులు బ్యాగులు దరించి ఎఫ్ సీఐ గోడౌన్ వైపు వెళ్ళారు. అనుమానం వచ్చి వారిని విచారించగా హైదరాబాద్ లోని హాసన్ నగర్, అత్తాపూర్, హాసన్ నగర్ కు చెందిన అస్వద్ , హైదరాబాద్ లోని బొల్లారం జిన్నారం పోచమ్మ బస్తీ కిచెందిన మోహిత్ కుమార్ ,పోచమ్మ బస్తికి చెందిన అమిత్ కుమార్ అను వీరి వద్ద 9 కిలోల ఎండు గంజాయి లభ్యమైందని తెలిపారు.వీరు ముగ్గురు జల్సాలకు, తాగుడుకు బానిస అయ్యి ఒరిస్సా లోని బరంపూర్ నుండి బొల్లారం లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్న వారి ద్వారా గంజాయి త్రాగడం అలవాటు అయ్యిందన్నారు. బరంపూర్ లో తక్కువ రేటుకు గంజాయి దొరుకుతుండటం తో, అక్కడ తక్కువ రేటు కి కొని హైదరాబాద్ ప్రాంతాలలో ఎక్కువ రేటు కి అమ్మి మన జల్సాలకు వాడుకోవచ్చు ,గంజాయి సేవించవచ్చునని పథకం వేసుకున్నారు.10.02.2025 ఈనెల 10న ఆ ముగ్గురు సికింద్రబాద్ లో ట్రెయిన్ ఎక్కి బరంపూర్, ఒరిస్సా రాష్ట్రం వెళ్లి అక్కడ రెండు రోజులు ఉండి 9 కిలోలు రూ 6 ,000 లకు కేజీ చొప్పున కొనుగోలు చేసి తిరుగు ప్రయాణమయ్యారు. రైల్వే స్టేషన్ లలో పోలిసు తనిఖీ లు ఎక్కువగా ఉన్నాయని నిందితులు మహబూబబాద్ రైల్వే స్టేషను లో దిగి ప్రైవేటు వాహనం లో వెళ్తుండగా ఖానాపూర్ శివారు లోపోలిసు వారు వాహనాలు తనికి చేస్తుండగా వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. పంచుల సమక్షంలో అట్టి గంజాయి 5 ప్యాకెట్ లలోని దానిని తూకం వేయగా 8.810 కేజీ లు ఉందని, దాని విలువ రూ.2,20,250 ఉందన్నారు. నిందితుల నుండి గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు సీఐ వివరించారు. చెన్నారావుపేటలో నాలుగు కేజీల గంజాయి మహబూబాద్ నుండి వరంగల్ కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. మహబూబాద్ జిల్లాకు చెందిన బండి శ్రవణ్ కుమార్ , రాకేష్ అనే ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై రెండు బ్యాగులలో నాలుగు కేజీల గంజాయిని మహబూబాబాద్ నుండి వరంగల్ కు తరలిస్తుండగా చెన్నారావుపేట మండలం లింగగిరి క్రాస్ రోడ్ వద్ద పోలీసులుకు పట్టుబడినట్లు తెలిసింది.పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్‌లో గీతాంజలి స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**నర్సంపేట ఫిబ్రవరి15 (నినాదం న్యూస్ ) :** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు కైవసం చేసుకున్నారు. హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ప్రతాపరెడ్డి , జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పింగిలి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గీతాంజలి పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు జి.శుభయశ్రీ రాష్ట్రస్థాయిలో నాల్గవ బహుమతి , జి.సహస్ర రాష్ట్ర స్థాయిలో అయిదవ బహుమతి , అజేంద్ర వర్మ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి , ఎం.దక్షిత జిల్లా స్థాయిలో రెండవ బహుమతి , ఎస్.కె ఇమ్రాన్ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి , జి.సాయి అద్విక్ ధయ్ , ఎస్కే.హర్షిన్ , వి.సాయి ప్రణీత , కే.స్వేచ్ఛ , బి.ధనుష్ , వి.సాత్విక , ఈ.రాజవర్ధన్ , కే.పూజిత లకు జిల్లా స్థాయిలో కన్సిలేషన్ బహుమతులు అందుకున్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ , ఇంచార్జ్ రాధా, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులుపవన్ ,కృష్ణ ,లత ,జ్యోతి , హరిప్రియ , సమత ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మోడీపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు, కానీ..!




ప్రధాని నరేంద్ర మోడీపై తాను వ్యక్తిగతంగా ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఢిల్లీ పర్యటనలో భాగంగా శనివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సుమారు గంటపాటు సమావేశమయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. తాజా రాజకీయ పరిస్థితులపై ఆయన చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని అన్నారు. కులగణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామని చెప్పారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్ అని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పింది తాను ఖచ్చితంగా చేస్తానని చెప్పారు. తెలంగాణలో కులగణన సమగ్రంగా నిర్వహించామని సీఎం రేవంత్ తెలిపారు. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గానీ కమిటీ గానీ వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తామన్నారు. ఇక, ప్రధాని నరేంద్ర మోడీపై తాను వ్యక్తిగతంగా ఏమీ దూషించలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని అన్నారు. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారన్నారు. ప్రధాని హోదాను తగ్గించే వ్యాఖ్యలు చేయలేదన్నారు. ప్రధాని మోడీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని అన్నాను.. కిషన్ రెడ్డి కూడా అదే మాట చెప్పారు అని రేవంత్ తెలిపారు. కాకపోతే ఎప్పుడు బీసీగా మారారు అన్న తేదీ సమయం విషయంలో తేడా ఉండొచ్చన్నారు. ఈ విషయంలో కిషన్ రెడ్డి చెప్పిన తేదీనే తాను అంగీకరిస్తున్నట్లు రేవంత్ చెప్పారు. మోడీకి చిత్తశుద్ధి ఉంటే జనగణన కూడా చేయాలన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని సీఎం రేవంత్ చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తామన్నారు. కాగా, మోడీ కులంపై చేసిన వ్యాఖ్యలకు బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చిన విషయం తెలిసిందే. 2001లో మోడీ గుజరాత్ సీఎం అయ్యాకే తన కులాన్ని బీసీగా మార్చుకున్నారని రేవంత్ ఆరోపించారు. అయితే, 1994లో కాంగ్రెస్ ప్రభుత్వమే మోడీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చిందని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పష్టం చేశారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### -సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):** జిల్లాలోని క్యాతన్ పల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ–ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరలో ఎ.పి.ఓ. పి.వి.టి.జి. మనోహర్, ఎ.టి.డి.ఓ. పురుషోత్తం, నాయక్ పోడ్ సంఘం ప్రతినిధులతో కలిసి పాల్గొని కాలభైరవ స్వామి, మైసమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. జాతరలో పారిశుద్ధ్యం, భక్తులకు త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, వైద్య –ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి అత్యవసర వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్సీ నుంచి బియ్యం నిలువల తొలగింపు



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి15(నినాదం న్యూస్) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో గత కొన్ని సంవత్సరాలుగా నిల్వ ఉన్న మధ్యాహ్న భోజన బియ్యాన్ని శనివారం తహసిల్దార్ పుష్పలత ఆధ్వర్యంలో అధికారులు తొలగించారు. గత నాలుగేళ్ల క్రితం కరోనా సమయంలో పాఠశాలలు మూత పడటంతో విద్యార్థుల కోసం ఇచ్చిన బియ్యాన్ని ఎమ్మార్సీలో భద్రపరిచారు. దీంతో ఏమ్మార్సీ లో సమావేశ మందిరం ఇంతకాలం బియ్యం నిల్వలతో ఉండగా ఉపాధ్యాయులకు ఉపయోగపడకుండా పోయింది. ఈ విషయాన్ని సంబంధిత మండల విద్యాధికారులు పలుమార్లు జిల్లా పాలనాధికారికి విన్నవించుకున్నారు. ఎట్టకేలకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం కౌటాల తహసిల్దార్ పుష్పలత పంచనామ చేసి, పనికిరాకుండా నిలువ ఉండిన బియ్యాన్ని ఒక గుంతలో పూడ్చివేశారు.

# పైసలే ప్రామాణికం..పనులు తాత్కాలికం

**-పెద్దగట్టు జాతర ఏర్పాట్లపై ముందుచూపు కరువు**
**-హడావుడిగా కొనసాగిన పనులు గతమంతా ఇదే తంతు అంటూ విమర్శలు**

**కోదాడ, నినాదం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో రెండో పెద్ద జాతరగా పేరుగాంచిన దురాజ్పల్లి పెద్దగట్టు (గొల్లగ ట్టు) లింగమంతుల స్వామి జాతర ఏర్పాట్లపై అధికారులకు ముందు చూపు లేకపోవడంతో ఏండ్ల తరబడి జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ప్రతి రెండేళ్లకు ఓసారి జరిగే ఈ జాతరకు వచ్చే భక్తుల సంఖ్య రాను రాను పెరుగుతూనే ఉంది. తెలంగాణ. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహా రాష్ట్ర, ఒడిశా, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల నుంచి యాదవ సోదరుల రాకతో పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా వసతులు కల్పిస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కానీవసతుల కల్పనపై అధికారులు సకాలంలో ఆలోచనలు చేయకపోవడమే భక్తుల పాలిట శాపంగా మారింది. ప్రతిసారి జాతరకు పదిహేను. ఇరువై రోజుల ముందు మాత్రమే నిధులు కేటాయిస్తుండటంతో అధికారులు నాణ్యతపై దృష్టి పెట్టకుండా హడావుడిగా పనులు చేయిస్తున్నారు. దీనినే అదునుగా చేసుకున్న కాంట్రాక్టర్లు పైసలే ప్రామాణికంగా తీసుకుంటూ పనులను తాత్కాలికంగా చేసేసి అధిక లాభాలను గడిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**సమస్యల తిష్ట..**
ప్రభుత్వం జాతరకు నిధులు కేటాయిస్తున్న ప్పటికీ దేవాలయ ప్రాంగణంలో సమస్యలు తీరడం లేదని అభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి. గుట్టపైన నీటి ఇబ్బందులు లేకుండా నీటి ట్యాంకును ఏర్పాటు చేసినప్పటికీ లక్షల సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తుండటంతో వారికి సరిపడా నల్లాలు లేక ఇబ్బందులు పడుతున్నారని భక్తులు చెబుతున్నారు. అలాగే గుట్టకు చుట్టూ భక్తులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు ఏర్పాటు, మహిళలకు సరిపడా డ్రెస్సింగ్ రూమ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. వాటిని కూడా అధికారుల ఎక్కడ చెవిన పెట్టారు వ్యర్థాల తో దుర్గంధం, నిలువ నీడలేక ఇబ్బందులు, పారిశుధ్యం లాంటి సమస్యలు తిష్ట వేశాయని భక్తులు ఆరోపిస్తున్నారు.

**గతంలోనూ గందరగోళం..**
గతంలో ధర్మకర్తల మండలి సక్రమంగా లేని కారణంగా దేవాలయ అభివృద్ధి పనులు జరగకపోవడంతో సౌకర్యాలు సరిగా ఉండక భక్తులు అనేక అవస్థలు పడ్డ సందర్భాలు ఉన్నాయి. 2015లో అధికారికంగా ఏర్పా టుచేసిన ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో జాతర సజావుగానే సాగింది. తదుపరి 2017, 2019 సంవత్సరాల్లో ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయక వాటి స్థానంలో తాత్కాలిక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి జాతరను నామ మాత్రంగానే జరిపించారు. తర్వాత 2021లోఅసలు కమిటీ లేకుండా అధికారుల పర్యవేక్షణలోనే జాతర నిర్వహించారు. అది ముగిసిన తర్వాత రెండు నెలలకు ధర్మకర్తల మండలి ప్రకటించగా సంవత్సరం తర్వాత పదవీకా లం ముగిసింది. తిరిగి 2023 జాతరకు పాలక మండలిని ఏర్పాటు చేసి దాని సారథ్యంలో ఏర్పాట్లు సవ్యంగానే చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం గత నెల 8వ తేదీన నూతన పాలకమండలిని ప్రకటించింది. అలాగే జాతరకు 28వ తేదీన రూ.5 కోట్లు ప్రకటించారు. కానీ పనులు మాత్రం తాత్కాలికంగానే కొనసాగాయని భక్తులు విమర్శిస్తున్నారు...కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కోసం 5 కోట్లు విడుదల చేశారు. కానీ నేటికి ఒక మంత్రి కూడా పెద్దగట్టు వైపు మాత్రం కన్నెత్తి కూడా చూడడం లేదు. ఈ క్రమంలో సియం రేవంత్ రెడ్డిని జాతరకు తీసుకుని రావాలని నాయకులు ప్రయత్నాలు చేసారు. టిడిపి లో ఉన్న సమయంలో పెద్దగట్టు దర్శనానికి వచ్చిన రేవంత్... జాతరకు వస్తాడా లేదా చూడాలి. ఆయన రాక కోసం భక్తులు, యాదవులు, యాదవ సంఘాలు ఎదురుచూస్తున్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి!

**కోదాడ, ఫిబ్రవరి 15(నినాదం న్యూస్):**
ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఫిబ్రవరి 20 , సిపిఐ యం యల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ బహిరంగ సభ పోస్టర్లను శనివారం లాల్ బంగ్లాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చినటువంటి 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఆనాడు అధికారంలోకి రాకముందు 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రకటించడం జరిగింది, 14 నెలల కాలం గడుస్తున్నా నేటికీ ఒక్క ఫ్రీ బస్సు తప్ప మిగతా ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు



చేసినటువంటి పరిస్థితి లేదు, మాటలకు చేతలకు పొంతన లేనటువంటి విధంగా పరిపాలన కొనసాగుతున్నదని ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తారీకున కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని చలో హైదరాబాద్ పిలుపునివ్వడం జరిగిందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కల్లబొల్లి మాటలతో కాలం వెలదీయక చిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, రైతు కూలి సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, మేకల కనకారావు, మాసెట్టి అంజయ్య, అనిల్, విజయ్, చోటు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన జాతిరత్నం సంత్ సేవాలాల్ మహారాజ్

**కోదాడ, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):**
సంత్ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని టీ పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ లు పేర్కొన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ బానోత్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గిరిజన జాతి అభివృద్ధి కొరకు తన



జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన జీవిత చరిత్రను భావి తరాలకు తెలియచెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకువెళ్లి సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులు బంజారా పాటలకు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట, పాటలతో సందడి చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, పిసిసి ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్, సుధీర్, డాక్టర్ దశరథ నాయక్, ఎమ్మార్వోలు హిమబిందు, సరిత, వాజీద్, ఎండిఓ రామచంద్రరావు, కమిటీ అధ్యక్షులు బానోతు బాబు నాయక్, ఉపాధ్యక్షులు భూక్య రవి నాయక్, మాలోత్ సైదా నాయక్, బర్మావత్ రాజు నాయక్, బానోతు నందాలల్ నాయక్, హాజీ నాయక్ పాల్గొన్నారు.

## సహకార సంఘాల పదవీకాలం 6 నెలలు పొడిగింపు హర్షణీయం



**కోదాడ, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 74 ను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ పాలకవర్గాన్ని ఆరు నెలలు పొడిగించినందుకు కోదాడ నియోజకవర్గం లోని పి ఎస్ సి ఎస్ చైర్మన్లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చైర్మన్లు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆరు నెలలు పొడిగించడం అభినందనీయమని అన్నారు. నల్గొండ డిసిసిబి సహకారాలతో సహకార సంఘాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామని కోదాడ నియోజకవర్గం పిఎసిఎస్ చైర్మన్లు తెలిపారు. సంఘం సభ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండ సైదయ్య,కాపుగల్లు చైర్మన్ నంబూరి సూర్యం, ఎర్రవరం చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, అనంతగిరి చైర్మన్ దేగ బాబు, కోదాడ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, చిమిర్యాల చైర్మన్ కొత్త రఘుపతి, చిలుకూరు చైర్మన్ జనార్ధన్, నడిగూడెం చైర్మన్ కొల్లు రామారావు, బేతవోలు చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్ష నిర్ణయం సరికాదు: మీలా వంశీ



**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా చల్ల లక్ష్మీకాంత్ నియామకం పట్ల ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షుడు మీలా వంశీ అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర్లు ఎవరిని సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదని ఒకే వ్యక్తికి రెండు పదవులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పట్టణ ఆర్యవైశ్య ఎన్నికలలో తనపై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో యువజన నాయకులు యామా సంతోష్, వెంపటి రవితేజ , ఫణి ,కర్నాటి కృష్ణ , వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం ప్రియులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో మద్యం అమ్మకాల జోరు ఊపందుకుంది. రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్.. దీంతో రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈమేరకు డిమాండ్ కు తగ్గట్లు బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతి.. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువశాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్. ఈ కంపెనీ సహా మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. సంబంధిత రుసుములు కూడా చెల్లించాయి.

# రేపటి నుంచి తెలంగాణలో కులగణన రీ సర్వే..

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్ ) :** తెలంగాణ సర్కారు నిర్వహించిన సర్వేలో దాదాపు 3 లక్షల కుటుంబాలకు పైగా తమ వివరాలను నమోదు చేసుకోలేదు. కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. కులగణనలో నమోదు చేసుకోని వారు ఈ నెల 16 నుంచి 28 వరకు నమోదు చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది. కులగణన వివరాల నమోదుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కాల్ సెంటర్ 040-21111111ను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కాల్ సెంటర్ పని చేయనుంది. ఇప్పటి వరకు కులగణన సర్వేలో నమోదు కాని కుటుంబ సభ్యులు మాత్రమే కాల్ సెంటర్ కు ఫోన్ చేసి పూర్తి వివరాలు ఇవ్వాలి. ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, అడ్రస్ తో పాటు పోస్టల్ పిన్ కోడ్ నంబర్ ను తెలియజేయాల్సి ఉంటుంది.ఫోన్ చేసిన వాళ్లు ఇచ్చిన అడ్రస్ ప్రకారం ఎన్యుమరేటర్లు వారి ఇంటికి వెళ్లి కులగణన చేయనున్నారు. మొబైల్ నంబర్ తో సెర్చ్ చేసి



సంబంధిత వ్యక్తి పాత డేటా బేస్ లో నమోదు అయ్యారా లేదా అనే వివరాలను పరిశీలించనున్నారు. గ్రేటర్ హైదరాబాద్ తో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను స్వీకరించి ఆయా జిల్లా కలెక్టర్లకు ఫార్వార్డ్ చేయనున్నారు. మరోవైపు ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. తెలంగాణలో 3,56, 323 కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొనలేదని అధికారులు చెప్పారు. గతేడాది నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు ప్రభుత్వం మొదటి సారి కులగణన సర్వే నిర్వహించిన సంగతి తెలిసిందే. దాదాపు 50 రోజుల పాటు ఈ సర్వేలో భాగంగా వివరాలను సేకరించారు. వివరాలు సేకరించిన అనంతరం ఓ రిపోర్టును ప్లానింగ్ కమిషన్ కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి అందించారు. ఆ తర్వాత ప్లానింగ్ కమిషన్ నివేదిక సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. అనంతరం ఆ నివేదికను కేబినెట్ కు పంపింది. అనంతరం కేబినెట్ ఆమోదం తెలపడంతో.. తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కులగణన నివేదికను ప్రవేశపెట్టారు.

# తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై బండి సంజయ్ కీలక ఆదేశాలు

**కరీంనగర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై కేంద్ర, రాష్ట్ర అధికారులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం సమీక్ష చేపట్టారు. భారత్ నుంచి వెళ్లిపోయి పాకిస్థాన్, చైనాలో స్థిరపడిన వారి ఆస్తులపై అధికారులతో చర్చించారు. మార్చిలోపు ఆస్తుల లెక్కలు తేల్చాలని కేంద్రమంత్రి ఆదేశించారు.హైదరాబాద్ తోపాటు రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లో ఎనిమీ ప్రాపర్టీస్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టత ఇవ్వాలని కోరారు. ఆ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి అధికారులను ఆదేశించారు.తొలుత రంగారెడ్డి జిల్లాలోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై వివరాలను అడిగి తెలుసుకున్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ముఖ్యంగా కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధిలో ఉన్న వందలాది



ఎకరాల ఎనిమి ప్రాపర్టీస్‌పై పురోగతి ఏంటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సర్వే నంబర్ల వారీగా పురోగతిని వివరించారు. కొన్ని స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని, మరికొన్ని చోట్ల రైతులు ఆక్రమించుకున్నారని తెలిపారు.ఇది ఇలావుండగా, ప్రధాని మోడీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మరో డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపిందని.. ఇందులో భాగంగానే సీఎం రేవంత్ ప్రధాని మోడీ కులంపై వ్యాఖ్యలు చేశారన్నారు. ప్రధాని మోడీపై సీఎం రేవంత్ చేసిన పరిశోధన పూర్తిగా విఫలమైందన్నారు బండి సంజయ్.ఎందుకంటే.. 1994లో గుజరాత్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే మోడీ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. . ఈ విషయాన్ని రేవంత్ మర్చిపోయారని మండిపడ్డారు. మోడీ కులంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏ కులానికి చెందినవారు? ఆయన మతం ఏంటో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీతోపాటు ఆయన కులం, మతం కూడా సీఎంకి తెలియదా? అంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ తాత ఫీరోజ్ జహంగీర్ అని అన్నారు.హిందూ సంప్రదాయంలో కులం తండ్రి ద్వారా వస్తుందన్నారు బండి సంజయ్. ఇప్పుడు ఎవరు చట్టపరంగా మతం మార్చుకున్నారో అనే చర్చ చేయాలనుకుంటే.. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా 10 జన్‌పథ్ నుంచి ప్రారంభించాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఎంత దృష్టి మరలించాలని ప్రయత్నించినా.. అది పనిచేయదన్నారు. ఇప్పటికే బీజేపీ తరపున తమ నిర్ణయం చెప్పామన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమని.. అలాంటి ప్రయత్నం చేస్తే అడ్డుకుంటామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు అమల్లోకి కొత్త పెన్షన్ విధానం..!!

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్ ) :** ఉద్యోగులకు పెన్షన్ విధానంలో మార్పులు తెస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇక నుంచి ఏకీకృత పెన్షన్ స్కీం అమలు చేయనుంది. ఈ క్రమంలో రాష్ట్రాలు సైతం ఇదే విధానం అమలు చేసే అవకాశం కనిపిస్తోంది. కొత్త విధానం అమల్లోకి తెస్తూనే కేంద్రం ఉద్యోగులకు వెసులుబాటు కల్పించారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్పీఎస్ కింద యూపీఎస్ ను ఎంపికను ఎంచుకోనే అవకాశం ఇస్తూనే.. అదే సమయంలో యూపీఎస్ ఎంపిక లేకుండా ఎన్పీఎస్ తో కొనసాగేలా ఆప్షన్ ను ఉద్యోగులకే ఇచ్చారు.

**కొత్త పెన్షన్ విధానం**

కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్ప టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్ గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్ ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు.తాజా నిర్ణయంతో వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్ గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతా యి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎ స్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.

**ప్రయోజనాలు**

ఇక, పదవీ విరమణ సమయంలో.. గ్రాట్యుటీతో ఒకేసారి చెల్లింపు కూడా లభిస్తుంది. ఒక ఉద్యోగి కేంద్ర ప్రభు త్వంలో కనీసం 10 సంవత్సరాలు పనిచేస్తే, అతనికి నెలకు కనీసం రూ. 10,000 పెన్షన్ లభిస్తుంది. యూపీఎస్ ని ఎంచుకునే ఉద్యోగుల పదవీ విరమణ నిధి రెండు భాగాలుగా విభజించారు. ఒకటి వ్యక్తిగత నిధి, మరొకటి పూల్ నిధి. వ్యక్తిగత నిధికి ఉద్యోగి, ప్రభుత్వం నుంచి సమాన సహకారం ఉంటుంది. పూల్ ఫండ్‌లో ప్రభుత్వం నుంచి అదనపు సహకారం ఉంటుంది.

# జాతరకు వేళాయే.. రేపటి నుంచే పెద్దగట్టు జాతర ప్రారంభం



యాదవుల ఆరాధ్య దైవంగా పిలుచుకునే.. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు జరగనుంది. రెండేళ్లకు ఒకసారి జరిగే పెద్దగట్టు జాతరకు ఇప్పటికే సర్కార్ నిధులు విడుదల చేసింది. జాతర ఏర్పాట్ల కోసం రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎక్స్ వేదికగా తెలిపారు. ఈమేరకు జిల్లా ప్రజల తరపున సీఎం రేవంత్ కు ఉత్తమ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. 60 ప్రత్యేక బస్సులు.. పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్‌ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఈ జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. సూర్యాపేట నుండి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 అని వివరించారు. జాతరకు టీజీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖవంతమని అన్నారు. ఏర్పాట్లు పూర్తి.. పెద్దగట్టు జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, ఇతర అధికారులతో కలిసి ఆయన ఆలయాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## టీజీఎస్ ఆర్టీసీకి 21 కోట్ల టోకరా, గో రూరల్ ఇండియా ఆస్తుల జప్తు

ప్రకటనల పేరుతో మోసానికి పాల్పడిన గో రూరల్ ఇండియా ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అటాచ్ చేశారు. ఆ సంస్థకు చెందిన రూ 6.47 కోట్ల విలువైన స్థిరాస్థులను తాత్కాలికంగా జప్తు చేశారు. తెలంగాణ ఆర్టీసీ బస్సులపై ప్రకటనల ప్రదర్శనకు గో రూరల్ ఇండియా సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.అయితే, ప్రకటనల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆర్టీసీకి ఇవ్వకుండా M/s GRIPL, M/s Poster town india pvt ltd, M/s Go transit media pvt ltd, M/s lime lite advetising pvt ltd వంటి అనుబంధ కంపెనీల ద్వారా గో రూరల్ ఇండియా నిర్వాహకులు వ్యాపారం చేశారని ఈడీ అధికారులు గుర్తించారు.కస్టమర్ల నుంచి వచ్చిన కోట్లాది రూపాయలు తమ సొంత ఖాతాల్లోకి మళ్లించారని ఈడీ దర్యాప్తులో తేలింది. తెలంగాణ ఆర్టీసీకి చెల్లించాల్సిన రూ. 21.72 కోట్ల బకాయిని చెల్లించకుండా ఆ డబ్బును వివిధ పెట్టుబడులకు ఉపయోగించారని ఈడీ అధికారులు తమ దర్యాప్తులో తేల్చారు. ఈ వ్యవహారంలో దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ అధికారులు తెలిపారు.రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డీపీవోభారీ మొత్తంలో లంచం తీసుకుంటూ ఓ ప్రభుత్వ అధికారి ఏసీబీకి చిక్కారు. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పుల్లూరు గ్రామ శివారులో ఓ వెంచర్ మేనేజర్ నుంచి లంచం వసూలు చేసేందుకు డీపీవో శ్యామ్ సుందర్ సిద్ధమయ్యాడు. వెంచర్ మేనేజర్ నుంచి రూ. 2 లక్షల లంచం తీసుకోవాలంటూ పుల్లూరు పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డికి సూచించాడు.వెంచర్ మేనేజర్ ఏసీబీ అధికారులకు సమాచారం అందించడంతో పంచాయతీ సెక్రటరీ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. డీపీవో సూచన మేరకే తాను రూ. 2 లక్షలు తీసుకున్నట్లు పేర్కొన్నాడు పంచాయతీ సెక్రటరీ. దీంతో అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. డీపీవో కార్యాలయంలో ఏసీబీ సోదాలు చేపట్టారు.